ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
శుక్రవారం 19 జనవరి 2024



అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి: డీవైఎఫ్ఐ

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 18: జిల్లాలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని గురువారం డీఈవో అశోక్‌కు డీవైఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా అక్రమ డిప్యూటే షన్లు వేసుకొని విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. దీంతో విద్యార్థులకు నష్టం జరుగుతోందన్నారు. వెంటనే డిప్యూటేషన్లు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్తీక్, దినకర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

● అదనపు కలెక్టర్ దీపక్ తివారి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, జనవరి 18: జిల్లాలోని 335గ్రామ పంచాయతీల్లో ప్రాథమిక అవసరాలను గుర్తించి సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలని అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో గ్రామాలఅభివృద్ధి ప్రణాళికలపై పంచాయతీకార్యదర్శులతో జరిపిన సమీక్షా సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి ఉమర్‌హుస్సేన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలన్నారు. గ్రామాల్లో పనిచేస్తున్న 29శాఖలను సమన్వయం చేసుకొని గ్రామసభలు నిర్వహించి ప్రణాళిక రూపొందించి ఈ-గ్రామసభ స్వరాజ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలను నిర్వహించాలన్నారు. శిశుమహిళా అభివృద్ధి, ఆరోగ్యం అంశాలపై పరిశీలించి గ్రామసభలలో వివరాలు తెలియజేయాలన్నారు. ప్రజలతో గ్రామపంచాయతీ పాలకవర్గంలో చర్చించి ప్రణాళిక రూపకల్పనకు కృషిచేయాలన్నారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిపనులు, రోడ్లు భవనాల నిర్మాణాలు, తాగునీరు, వ్యవసాయం, ఇతర రంగాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టిసారించాలని, సీఎస్ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని తెలిపారు. రూపొందించిన ప్రణాళికల వివరాలను ఈనెల31లోగా ఈ-గ్రామస్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

గిరిజన ఆవాసాల అభివృద్ధికి పెద్దపీట



● జన్‌మన్ పథకం ద్వారా మౌలిక వసతుల కల్పన
● ఈ నెల 15న ప్రారంభించిన ప్రధాని
● జిల్లాలో 149 గ్రామాలకు లబ్ధి

ఆసిఫాబాద్, జనవరి 18: అంతరించిపోతున్న ఆదిమ గిరిజన జాతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(జన్‌మన్) అనే కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకాన్ని ఈనెల 15న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ పద్ధతిన ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆదిమ గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లాలో మారుమూల ఆదిమ గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలైన విద్య, వైద్యం అందక పేదరికంలో మగ్గుతున్న కోలాం, తోటి ఆదివాసీల ఆవాసాలలో కనీస సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. జిల్లాలో ఈ పథకం ద్వారా అధికారులు సర్వేలు నిర్వహించి 149 గ్రామా లను గుర్తించారు. 2023- 24 ఆర్థిక సంవత్సరం నుంచి 2025-26ఆర్థిక సంవత్సరం వరకు జన్‌మన్ పథకాన్ని అమలు చేయనున్నారు.

గూడాలకు మహర్దశ..

ఆదిమ గిరిజనులు(పీవీటీజీ) గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. విద్యావైద్యం అందడం లేదు. వారికి అవకాశాలు లేవు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం జన్‌మన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి వారి జీవితాలలో అభివృద్ధి వెలుగులు నింపేలా చర్యలు చేపట్టనున్నారు. ఆదిమ గిరిజన గ్రామాల్లో నిరక్షరాస్యత సమస్యను తొలగించేందుకు అందు బాటులో ఉన్న పాఠశాలలను బలో పేతం చేయనున్నారు. ఇంగ్లీష్ మీడియంలో పిల్లలకు సరళంగా అర్థమయ్యేలా విద్యా బోధన అందిం చేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందిం చనున్నారు.

ప్రతి వంద కుటుంబాలకు ఒక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయనున్నారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా గర్భిణులకు ప్రసవ సమయంలో ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. వ్యవసాయానికి కావాల్సిన ఎడ్లు, వ్యవసాయ పని ముట్లు, ట్రాక్టర్లను రాయితీపై అందజేయడం, గిరివి కాసం కింద బోర్లు, మోటార్ల సౌకర్యం కల్పించి వ్యవసాయం చేసుకునేందుకు వసతులను కల్పిం చనున్నారు. నిరుద్యోగ యువత ఆసక్తిని గుర్తించి వారికి ఐటీడీఏ ద్వారా ఉచిత భోజనం, నివాసం కల్పించి వృత్తినైపుణ్యాల శిక్షణ కల్పించి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఈ పథకాన్ని పక డ్బందీగా అమలుచేసేందుకు గిరిజన సంక్షేమశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

జిల్లాలో 149 గ్రామాల ఎంపిక..

జన్‌మన్ పథకం ద్వారా జిల్లాలో 149గ్రామాలను ఎంపిక చేశారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆదిమ గిరిజనుల అభివృద్ధి కోసం సర్వే నిర్వహించారు. జిల్లాలోని కోలాం, తోటి తెగలకు చెందిన ఆదిమ గిరిజనగ్రామాలను గుర్తించారు. ఇందులో 145కోలాం గ్రామాలు ఉండగా నాలుగు తోటి గ్రామాలున్నాయి. జన్‌మన్ పథకం ద్వారా ఈ గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు.

149 గ్రామాలను ఎంపిక చేశాం :
రమాదేవి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారిణి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జన్‌మన్ పథకం ద్వారా జిల్లాలో 149కోలాం, తోటి గ్రామాలను సర్వే చేసి ఎంపిక చేశాం. ఈ గ్రామాల్లో మౌలిక వస తులతోపాటు విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ అవసరాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా వారికి అందజేస్తాం. జిల్లాలో జన్‌మన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఏర్పాట్లను పూర్తిచేశాం. జిల్లాలోని జోడేఘాట్, సుంగాపూర్ గ్రామాల్లో వసతి గృహాల నిర్మాణాలను చేపట్టడం తోపాటు ఇతరసౌక ర్యాలు కల్పించేందుకు ప్రత్యేకదృష్టి సారిస్తున్నాం.

28న మేరు సంఘం ఎన్నికలు

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 18: ఈనెల28న జిల్లా కేంద్రంలోని మేరు సంఘ భవనంలో మేరు సంఘం మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు ఆ సంఘం బాధ్యులు అక్కు విజయ్, సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుంచి 24వరకు నామినేషన్లు దాఖలు, 25న విత్‌డ్రా ఉంటుంది, నామినేషన్ వేసేవారు రూ.3వేలు చెల్లించాలన్నారు. విత్‌డ్రా చేసుకుంటే రూ.1500కి తిరిగి చెల్లిస్తామన్నారు.

24న విద్యార్థులకు పోటీలు

ఆసిఫాబాద్, జనవరి 18: ఈనెల 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మహిళాసాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లావిద్యాశాఖ సమన్వయంతో కేజీబీవీ, జిల్లాపరిషత్, ఆశ్రమపాఠశాలల్లో విద్యార్థినులకు క్రీడా పోటీలు, స్పీచ్, పేరెంట్స్‌మీటింగ్, బేటీబచావో- బేటీపడావో కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా సంక్షేమాధికారి సావిత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 18: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన గురుకులాల్లో 2024-25 విద్యాసంవత్సరం వీటీజీ సెట్ 5వ తరగతి ప్రవేశానికి ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు మీసేవ కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు.

విద్యుత్ తీగలు అమరిస్తే కఠినచర్యలు

జైనూర్, జనవరి 18: అడవి జంతువులను వేటడానికి విద్యుత్‌తీగలు అమరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జైనూర్ పోలీసులు హెచ్చరించారు. గురువారం వారు జైనూర్ వారసంతలో దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల సిర్పూర్(యు) మండలంలో కొందరు అడవి జంతువులను వేటాడడం కోసం అమర్చిన విద్యుత్ తీగ తగిలి ఒకరు మృతి చెందారన్నారు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, పిల్లలు అనాథలయ్యారన్నారు.

చెప్రాలకు భక్తుల మహాపాదయాత్ర



చెప్రాలకు పాదయాత్రగా తరలివెళ్తున్న భక్తులు



చప్రాలలో కార్తీక్ మహారాజ్‌స్వామి చిత్రపటంతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

బెజ్జూరు, జనవరి 18: బెజ్జూరు మండలం ఎల్కపల్లి(బి) హనుమాన్ ఆలయం నుంచి మహారాష్ట్రలోని చెప్రాల హనుమాన్ మందిర్ ప్రశాంత్‌ధాం వరకు పాదయాత్రగా భక్తులు బయలుదేరారు. 9వ మహాపాదయాత్రను గురు వారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, జడ్పీటీసీ పుష్పలత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రతో ఆధ్యాత్మిక భావం పెంపొందుతుందన్నారు. పాదయాత్ర నిర్వహిస్తున్న కమిటీని అభినందించారు. సుమారు 45 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. పాదయాత్ర భక్తులకు దారిపొడవున పలువురు దాతలు తేనీరు, పండ్లు పంపిణీ చేశారు. చెప్రాడ హనుమాన్ ప్రశాంతధాంకు సాయంత్రం చేరుకున్న భక్తులతో కలిసి ఎమ్మెల్యే హరీష్‌బాబు కార్తీక్ స్వామి చిత్రపటంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. ఆ తర్వాత భక్తులకు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నదానం చేశారు. స్వయంగా ఎమ్మెల్యే హరీష్ బాబు భక్తులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఎస్సై విక్రం, నాయకులు శ్రీవర్ధన్, మహేష్, సతీష్, సంతోష్‌బాలకృష్ణ, దిగంబర్, శ్యాంసుందర్, సుధాకర్‌గౌడ్, బాపురావు, కిరణ్, నీలేష్, తిరుపతి, భాస్కర్, మహేందర్, జగన్మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాదయాత్ర భక్తులకు అల్పాహారం పంపిణీ

చింతలమానేపల్లి: చప్రాల ప్రశాంతధాం ఆలయానికి మండల మీదుగా పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు గురు వారం అభయాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు పండ్లు, పులిహోర పంపిణీ చేశారు. మా ఫౌండేషన్ సభ్యుడు ప్రవీణ్ అరటిపండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మారుతి, రవీందర్‌గౌడ్, రాజన్న, ప్రవీణ్, శేఖర్‌లు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది

● ఆసిఫాబాద్ అటవీ రేంజ్ అధికారి అప్పలకొండ

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 18: ప్రభుత్వ ఉద్యోగంలో పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని ఆసిఫాబాద్ అటవీ రేంజ్ అధికారి అప్పలకొండ అన్నారు. ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలో బీట్ అధికారిగా విధులను నిర్వహిస్తున్న కామరాజ్‌కు సెక్షన్ అధికారిగా పదోన్నతి వచ్చి బదిలీకాగా రేంజ్ కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగంలో పదోన్నతి మరింతబాధ్యత పెంచుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్, ప్రవీణ్‌కుమార్, సరోజరాణి, రాజేశ్వరచారి, సెక్షన్‌అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సెక్షన్ అధికారి కామరాజ్‌ను సన్మానిస్తున్న ఎఫ్ఆర్వో

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

● జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం




సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్, సీఈవో

ఆసిఫాబాద్, జనవరి 18: జిల్లాలో పనిచేయడం ఇష్టం లేకుంటే అధికారులు వెళ్లిపోవచ్చుని అంతేకాని అభివృద్ధికి అడ్డుగామారితే ఊర్కొనేది లేదని జిల్లా ప్రజాప్రతినిధులు స్టాండింగ్ కమిటీలో అధికారులను హెచ్చరించారు. జిల్లా పరిషత్ హాల్‌లో చైర్మన్ కోనేరు కృష్ణారావు, సీఈవో రత్నమాల అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబుతోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధశాఖల అభివృద్ధి నివేదికలను ప్రవేశపెట్టగా అధికారుల ప్రవర్తన తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారులకు ఫోన్‌చేస్తే కనీసం స్పందించడం లేదన్నారు. అటువంటి వారు ఇక్కడ పనిచేయాల్సిన అవసరంలేదని జిల్లా అటవీశాఖ అధికారిణి ఉద్దేశించి ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జిల్లాలో రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు ఇవ్వక అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న మహారాష్ట్రలో తెలంగాణతో సంబంధం ఉన్నచోట రహదారులు పూర్తయ్యాయని వాటికి తెలంగాణలో లింకురహదారి పూర్తి కాలేదని దీనికి నిదర్శనమే కెరమెరి మండలం జంగుబాయి దేవస్థానంఅన్నారు. గతంలో అనేకసమావేశాల్లో రహదారులకు అనుమతుల విషయం జిల్లాఅటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తే జిల్లాలో పనిచేయాల్సిన అవసరం లేదన్నారు. అదే సందర్భంలో రానున్న రోజుల్లో ఎటువంటి అనుమతులు లేకుండా అటవీ ప్రాంతాల్లో మొరంతో రహదారులు నిర్మిస్తామని అప్పుడు ఎవరు అడ్డు పడుతారో చూస్తామంటూ హెచ్చరించారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు వివిధ శాఖలకు సంబంధిం చిన పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు జవాబుదారితనంగా ఉండాలన్నారు. జిల్లాలో అదేదీ కనిపించడం లేదన్నారు. పులుల మృతికి సంబంధించి ఆదివాసీలపై పెట్టిన కేసులను అక్రమమైనవిగా అభి వర్ణించారు. జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పాలకవర్గం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అంకు సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన డైట్ భవనం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులు పూర్తిస్థాయిలో నివేదికలు తీసుకొనిసమావేశానికి రాకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

రొంపల్లి - గుండాల రోడ్డును పునర్నిర్మిస్తాం

● గ్రామస్థులతో ఎస్పీ సురేష్‌కుమార్



ఎస్పీ సురేష్‌కుమార్‌తో గుండాల, రొంపల్లి గ్రామస్థులు

తిర్యాణి, జనవరి 8: మారుమూల గిరిజన ప్రాంతమైన గుండాల గ్రామానికి రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు గురువారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సురేష్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. గతంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో వేసిన రోడ్డు కోతకు గురై రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఎస్పీకి విన్నవించారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎస్పీ రొంపల్లి నుంచి గుండాల గ్రామానికి రోడ్డు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగుబాయి, మాజీ ఎంపీటీసీ మోతిరాం, రాము, అశోక్, పత్తుబాయి పాల్గొన్నారు.

పత్తి జీపు బోల్తా



వాగులో పడిపోయిన జీపు

కాగజ్‌నగర్, జనవరి 18: కాగజ్‌నగర్ జగన్నాథ్‌పూర్ వాగులో గురు వారం ఉదయం పత్తిలోడుతో వెళ్తున్న జీపు వాగులో దిగబడింది. దీంతో ట్రాక్టర్‌తో జీపును బయటకు తీస్తున్న క్రమంలో అదుపుతప్పి బోల్తాపడింది. పత్తి అంతా వాగు నీటికి తడిసి ముద్దయింది. భీమినికి చెందిన జాడి సంతోష్ కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కు పత్తిని అమ్మేందుకు తీసుకెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.



రిపబ్లిక్‌డేకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జీఎం



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం

మందమర్రిటౌన్, జనవరి 18 : ఈనెల26న నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఏరియా జీఎం మనోహర్ తెలిపారు. గురువారం సాయంత్రం జీఎం కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయా డిపార్టుమెంట్ల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. వేడుకలకు వీక్షించేందుకు వారికి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. వేడుకలకు సింగరేణి పాఠశాల మైదానం ముస్తాబు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, అధికారులు నాగరాజు, శ్యాంసుందర్, రాందాస్, వైడీశ్వర్, ఉష, అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి సత్తా చాటాలి..

సింగరేణి కార్మిక క్రీడాకారులు కోల్ ఇండియా పోటీలతోపాటు రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించి సింగరేణి సత్తాను చాటాలని ఏరియా జీఎం మనోహర్ అన్నారు. గురువారం మందమర్రి జీఎం కార్యాలయంలో 2022-23ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రీడాదుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో కార్మికక్రీడాకారులు ప్రతిభ కనబర్చి సింగరేణి సంస్థకు పేరు తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు వైడీశ్వర్, డీవైపీఎం మైత్రేయ బంధు తదితరులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మన చేతిలోనే

శ్రీరాంపూర్, జనవరి 18: మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుందని సింగరేణి ఏరియా వైద్యాధికారి లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. గుండెపోటుపై ఆర్కే6 గనిపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై గుండెపోటు లక్షణాలు, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఉద్యోగులు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ, ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. నిత్యం వ్యాయామం చేయాలని కోరారు. కార్యక్రమంలో రక్షణాధికారి కాదాసి శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సునీల్ కుమార్, రెస్క్యూ సిబ్బంది సత్యనారాయణ, సదాశివ, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కోల్ ఇండియా హాకీ పోటీల్లో సింగరేణి జట్టు బోణీ



విజయం సాధించిన సింగరేణి జట్టు

శ్రీరాంపూర్, జనవరి 18: కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్‌లో సింగరేణి జట్టు బోణీ కొట్టింది. భూపాలపల్లిలోని కృష్ణకాలనీ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో గురువారం హాకీ పోటీలు ప్రారంభం కాగా, ఈనెల 21వతేదీ వరకు జరుగనున్నాయి. ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్) ఎన్‌వికె శ్రీనివాస్ ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(తెలంగాణ) జట్టు మహానగర్ కోల్ ఫీల్డ్స్(ఒడిషా) జట్టుతో తలపడింది. ఇందులో ఎంసిఎల్ జట్టు1 గోల్ చేయగా, ఎస్‌సీసీఎల్ జట్టు మూడు గోల్స్ చేసి విజయం సాధించింది. అలాగే మరోమ్యాచ్‌లో డబ్ల్యూసీఎల్(మహారాష్ట్ర), ఎన్‌సిఎల్ (మధ్యప్రదేశ్) జట్లు తలపడగా, ఎన్‌సిఎల్ జట్టు 2 గోల్స్ చేయగా, డబ్ల్యూసీఎల్ జట్టు 1 గోల్ చేసి ఓటమి పాలైంది. సింగరేణి జట్టు విజయం సాధించడంతో కంపెనీ అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి జట్టు పక్షాన మేనేజర్‌గా డిప్యూటీ పర్సనల్‌మేనేజర్ పాలకుర్తి రాజు, కోచ్‌గా అసిస్టెంట్ స్పోర్ట్స్‌సూపర్‌వైజర్ సిహెచ్ అశోక్, కెప్టెన్‌గా ఈపీఆపరేటర్ తోటసురేష్ వ్యవహరిస్తున్నారు.

మాయమాటలు నమ్మి మోసపోకండి: సీఎండీ

మందమర్రిటౌన్, జనవరి 18: సింగరేణి కార్మికులు ఎవరి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సింగరేణి సీఎండీ బలరాం అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ఆయన మాట్లాడుతూ మెడికల్ బోర్డు అన్‌ఫిట్ కోసం చాలా మంది పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి కార్మికుల నుంచి డబ్బులు కాజేస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అనారోగ్య కారణాలతో విధులు నిర్వహించలేని సింగరేణికార్మికుల కోసం సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డును పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుండా నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ అన్‌ఫిట్ చేస్తామని మాయమాటలు చెప్పేవారి మాటలు నమ్మవద్దన్నారు. అనారోగ్యకార్మికులకు నిపుణులైన వైద్యులు అన్నిపరీక్షలు చేసినతర్వాత అన్‌ఫిట్ చేసే అవకాశాలుంటాయని తెలిపారు. మెడికల్ బోర్డుకు హాజరయ్యే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన సింగరేణి ఉద్యోగులు

శ్రీరాంపూర్, జనవరి 18: బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌ను సింగరేణి సింగరేణి ఎస్‌సీ, ఎస్‌టి ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్మికుల సమస్యల గురించి ఆయనతో చర్చించారు. తమ యూనియన్‌కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్‌ఏరియా ఉపాధ్యక్షుడు దేగల ప్రవీణ్, ఎస్‌టి వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోసం చలువ పందిళ్ల ఏర్పాటు

వేములవాడ జనవరి 18: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు చలువ పందిల్ల ఏర్పాటు ప్రారంభించారు. మేడారం సమ్మక్కసారక్క జాతరకు వెళ్లడానికి ముందు ఆన వాయితీ ప్రకారం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకునే క్రమంలో వేలాది మంది భక్తులు ప్రతినిత్యం వేములవాడకు తరలివస్తున్నారు. దీనికి తోడు మహాశివరాత్రి ఉత్సవాలు సమీపిస్తుండడంతో ఆలయ అధికారులు చలువ పందిల్ల ఏర్పాటుపై దృష్టిసారించారు. ఆలయ ఈవో కార్యాలయం, ఆలయ పరిసరాలతో పాటు పలుప్రాంతాల్లో చలువపందిళ్ల ఏర్పాటు చేస్తున్నారు.

ప్రత్యేక లడ్డు కౌంటర్లు: మహాశివరాత్రి జాతరసందర్భంగా వేములవాడకు వచ్చే భక్తులకోసం ప్రత్యేకలడ్డు కౌంటర్ల ఏర్పాటుపై రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం అధికారులు దృష్టిసారించారు. మహాశివరాత్రిజాతర జరిగే మూడు రోజులపాటు భక్తులుఆలయం పడమరవైపులోని మహిషాసురమర్దిని ఆల యం ముందునుంచి దక్షిణం వైపుద్వారం నుంచి బయటకు వెళ్తుంటారు. దక్షిణవైపు ద్వారం పక్కనే గతంలో ఆంధ్రాబ్యాంకు ఉన్న భవనంలో లడ్డు కౌంటర్లు ఏర్పాటుచేసేవారు. ఇక్కడలడ్డుకౌంటర్లు ఏర్పాటుపై పోలీసు అధికా రులు అభ్యంతరం వ్యక్తంచేయడం, భక్తులుత్వరగా బయటకువెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడడంతో ఆరుబయట స్థలంలో లడ్డు కౌంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రాజేశ్వరపురం చివరి భాగంలోని జనరేటర్ షెడ్డు సమీపంలో కొత్తగా నిర్మించిన షెడ్డులో లడ్డు కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు.

వరి సాగుకే రైతుల మొగ్గు

-పంట మార్పిడిపై ఆసక్తి చూపని రైతులు



భీమారం, జనవరి 18 : మండల రైతులు ఎక్కువగా వరి పంట సాగుకు మొగ్గు చూపుతున్నారు. తరుచూ వరిసాగు చేయడంతో భూసారం తగ్గి దిగుబడి సాధించడం కష్టమని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. పంట మార్పిడిపై రైతులకు అవగాహ న కల్పిస్తున్నా రైతులు ఆసక్తి చూపడం లేదని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

మండలంలో గత యాసంగిలో 4,500 ఎకరాలు వరి సాగు చేయగా ఇందులో 3500 ఎకరా లను గొల్లవాగు ప్రాజెక్టు, చెరువులపై ఆధారపడి రైతులు సాగు చేశారు. వెయ్యి ఎకరా లు బోర్ల కింద సాగు చేశారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో దాదాపు 5 వేల పై చిలుకు ఎకరాల్లో వరి సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు తెలిపారు. నీరు సమృద్ధిగా లేని చోట ఆరుతడి పంటలైన మినుము, పెసరు, నువ్వులు, మొక్కజొన్న, జొన్న తదితర పంటలు సాగు చేసేవారు. కానీ ఈ సంవత్సరం నీరు లేని చోట సైతం బోర్లు వేసి రైతులందరు వరి సాగువైపే మొగ్గు చూపుతున్నారు. మండలంలో గొల్లవాగు ప్రాజెక్టు కింద వరి సాగు చేసిన రైతులకు మంచి దిగుబడి రావడంతో మళ్లీ వరి సాగుపైనే మొగ్గు చూపుతున్నారు. వరిలో ఎంటీయూ1010, 1156, 1153, కూనారం సన్నాలు, తెలంగాణ సోనా వంటి రకాలను వేస్తున్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాం

- మార్క్‌గ్లాడ్‌సన్, ఏవో

రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడిపై అవగాహన కల్పించాం. నీటి వనరులు లేని రైతులకు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించాం. పంట మార్పి డితో భూసారం పెరిగి పంట దిగుబడి వస్తుంది. ఎప్పుడు ఒకే రకంగా పంటలు సాగు చేస్తే భూసారం దెబ్బతింటుంది. భూసారాన్ని బట్టి నేలలో ఉన్న పోషకాలను వినియో గించుకుని వాటికి తగ్గ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించాం.

వరి సాగు చేస్తున్నా

-సందెల తిరుపతి, రైతు,

పదెకరాల్లో వరి పంట సాగు చేస్తున్నాను. ఎలాంటి మందులను పిచికారీ చేయాలి. ఎరువులను వాడాలని పూర్తిగా అవగాహన కలిగి ఉన్నాను. గత యాసంగిలో ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. గొల్లవాగు ప్రాజెక్టు కింద సాగు చేసే రైతులకు ఇప్పటికే అధికారులు నీరు అందించాల్సి ఉన్నప్పటికీ నీరు అందించకపోవడంతో రైతులు కొంత ఆవేదనకు గురవుతున్నారు.

బల్మూరి వెంకట్‌ను కలిసిన నాయకులు

మందమర్రిటౌన్, జనవరి 18: ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ ప్రకటించడంతో మందమర్రికి చెందిన ఎన్ఎస్‌యూఐ నాయకులు గురువారం హైద్రాబాద్‌లో వెంకట్‌ను మర్యా ద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలు వాలతో సత్కరించారు. వెంకట్ చేసిన సేవలను గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. మహంత్ అర్జున్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య

లక్షెట్టిపేట రూరల్, జనవరి 18: దౌడెపల్లి గ్రామానికి చెందిన గాగిరెడ్డి లక్ష్మారెడ్డి (64) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కూతురు కెనడాలో నివాసం ఉండగా, కొడుకు హైదరాబాదులో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. పిల్ల లు దూరంగా ఉండటంతో లక్ష్మారెడ్డి దిగులు చెందేవాడు. కొడుకు కుమారస్వామి సంక్రాంతి పండుగకు ఇంటికి వచ్చి బుధవారం మధ్యాహ్నం హైదరాబాదు వెళ్ళాడు. భార్య బంధువుల ఇంటికి వెళ్ళింది. కుమారుడిని ఆటో ఎక్కించి వచ్చి పిల్లలు దగ్గరలేరనే మనస్థాపంతో పురు గుల మందు తాగాడు. రాత్రి భార్య వచ్చి చూసేసరికి మృతి చెంది ఉన్నాడు. మృతుడి కుమారుడు కుమార స్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

డ్రోన్ కెమెరాతో పరిశీలన



తనిఖీ చేస్తున్న పోలీసులు

వేమనపల్లి, జనవరి 18 : ప్రాణహిత నది తీర ప్రాం తాల్లో గురువారం సాయంత్రం నీల్వాయి ఎస్ఐ సుబ్బా రావు ఆధ్వర్యంలో పోలీసులు డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పా టు చేశారు. డ్రోన్ కెమెరాను నది తీర ప్రాంతంలో ఎగు రవేసి సమాచారాన్ని తెలుసుకున్నారు. అవతలి వైపు ఉన్న మహారాష్ట్ర నుంచి వ్యక్తులను తనిఖీలు చేశారు. వారి వివరాలను సేకరించారు.

దళారులకు పత్తి అమ్మవద్దు

● మార్కెట్‌శాఖ కార్యదర్శి భాస్కర్



జిన్నింగ్ మిల్లును తనిఖీ చేస్తున్న మార్కెట్ శాఖ కార్యదర్శి భాస్కర్

సిర్పూర్(టి), జనవరి 18: రైతులు పత్తిని దళారులకు అమ్మవద్దని కాగజ్ నగర్ మార్కెట్‌శాఖ కార్యదర్శి భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీరామ్ జిన్నింగ్ మిల్లును ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సీసీఐ ద్వారా ఇప్పటివరకు 65వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశామన్నారు. ఇంకా కొనుగోళ్లు చేస్తామని రైతులు పత్తిని విక్రయించేటప్పుడు 35 క్వింటాళ్లపై ఉంటే పట్టాపాసు పుస్తకం తప్పకుండా తీసుకు రావాలన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో సీసీఐకే పత్తిని విక్రయించాలన్నారు. దళారులకు అమ్మి నష్టపోవద్దన్నారు. అనంతరం జిన్నింగ్ మిల్లు రికార్డులను తనిఖీచేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

సిర్పూర్(టి), జనవరి 18: ఈనెల 25న అంతర్జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ ఆర్ శ్రీనివాస్ కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధపార్టీల నాయకు లతో ఓటరు జాబితా సవరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల20,21తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ముబీను ద్దీన్, జగత్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

రెబ్బెన, జనవరి 18: గోలేటిలోని వృద్ధాశ్రమంలో గురువారం వృద్ధు లకు ఎస్సై చంద్రశేఖర్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు మీకోసంలో భాగంగా ఈ కార్యక్ర మాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిరుపేద వృద్ధులను ఆదుకోవటం సంతో షంగా ఉందన్నారు.

కొండపల్లిలో పోచమ్మ విగ్రహ ప్రాణప్రతిష్ఠ




పోచమ్మ విగ్రహానికి జలాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

పెంచికలపేట, జనవరి 18: మండ లంలోని కొండపల్లి గ్రామంలో నూత నంగా నిర్మించిన పోచమ్మ విగ్రహా నికి అర్చకులు అశోక్‌చారి, దేవర వినోద్ ప్రాణప్రతిష్ఠ చేశారు. ఈ సంద ర్భంగా తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామస్థులు ఆలయసమీపంలో బోనాలు వండి అమ్మవారికి సమర్పించారు. అగ్నిగుండాలు ఏర్పాటు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. స్థానిక సర్పంచ్ సంజీవ్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

రెబ్బెన, జనవరి 18: పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ గురు వారం రెబ్బెన ఎంఈవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యూనియన్ గౌరవ అధ్యక్షుడు వెలి శాలి కృష్ణమాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లింపులో జాప్యం చేస్తోందన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈవోకు అందజేశారు. ధర్నాలో సంఘం సభ్యులు విజయ, రాజేశ్వరి, కృష్ణవేణి, భాగ్య, హసినా, పర్వతి, పోశక్క, తదితరులు పాల్గొన్నారు.





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్



కలగానే మిగిలిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

- 108 సేవలకు దూరం
- సమస్యల వలయంలో తాండూర్ మండలం


జూనియర్ కళాశాల కోసం రిలే దీక్షల్లో ఏబీవీపీ,బీజేపీ నాయకులు (ఫైల్)

తాండూర్, జనవరి 18: తాండూర్ మండల కేంద్రం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, 108 అంబులెన్స్ సౌకర్యం, పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటర్ విద్య కోసం విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సౌకర్యం లేక మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.

- ప్రభుత్వ జూనియర్ కళాశాల

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యేటా సుమారు 600 మంది విద్యార్థులు పదో తరగతి పూర్తి చేస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి కార్పొరేట్ కళాశాలల్లో చదవలేక చదువు మధ్యలోనే మానేస్తున్నారు. కొందరు విద్యార్థులు పక్క మండలాలైన రెబ్బెన, బెల్లంపల్లి, ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారు. గత ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి పురోగతి లేదు. మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు ధర్నా నిర్వహించినా, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఈ యేడాదైనా కళాశాల ఏర్పాటు చేస్తే పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

అంబులెన్స్ సౌకర్యం లేక ఇబ్బందులు

అత్యవసర సమాయాల్లో 108 అంబులెన్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్క మండలాలైన భీమిని, తిర్యాణి, బెల్లంపల్లి అంబులెన్స్‌లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాండూర్ మండలానికి మంజూరైన అంబులెన్స్ రెబ్బెన మండలానికి కేటాయించారు. దీంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పబ్లిక్ టాయిలెట్లు లేక ఇబ్బందులు

మండల కేంద్రంలోని ఐబీ ప్రాంతానికి నిత్యం వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు దూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఐబీ కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడంతో మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

- దాగం రాజారాం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి



మండలానికి 108 అంబులెన్స్ సౌకర్యం లేక రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రసవాలకు ఇబ్బందిగా ఉంటుంది. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని తరలించేందుకు అంబులెన్స్ లేకపోవడంతో మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. ఐబీ కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- శ్రీకృష్ణదేవరాయలు, ఏబీవీపీ జిల్లా కన్వీనర్



మండలంలో జూనియర్ కళాశాల లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులు పక్క మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కళాశాల ఏర్పాటు చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టర్, తహసీల్దార్‌కు వినతా పత్రాలు అందించడంతో పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టాం. ఇప్పటికైనా ప్రభుత్వం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి.

మెప్మా ఆర్పీలకు వేతనాలు పెంచాలి


అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న మెప్మా ఆర్పీలు

చెన్నూరు, జనవరి 18: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న మెప్మా ఆర్పీలకు వేతనాలు పెంచాలని గురువారం అదనపు కలెక్టర్ రాహుల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆర్పీల సంక్షేమ సంఘం నాయకురాళ్లు భూమక్క, రేణుకలు మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నామన్నారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, హెల్త్‌కార్డులు, రూ.5 లక్షల బీమా, పీఆర్‌సీని అమలు చేయాలని కోరారు. ఆర్పీలు లక్ష్మీ,సరిత, తదితరులు పాల్గొన్నారు.

16న రెడ్‌క్రాస్ సొసైటీ వార్షిక సమావేశం


అదనపు కలెక్టర్‌కు ఉత్తర్వులను అందజేస్తున్న సొసైటీ సభ్యులు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 18: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశంతోపాటు కార్యవర్గ ఎన్నికల ప్రక్రియను ఫిబ్రవరి 16న నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశం, ఎన్నిక సంబంధిత రాష్ట్ర శాఖ ఉత్తర్వులను జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి అనిల్‌కుమార్, వైస్ చైర్మన్ మహేందర్‌లు అదనపు కలెక్టర్‌కు అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం గల పోషకులు, ఉప పోషకులు, జీవిత సభ్యులు, సహచరులతో కలెక్టరేట్‌లో సమావేశం, కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. సభ్యత్వం పొందిన వారు రెడ్‌క్రాస్ గుర్తింపు కార్డు, ఓటరు, ఆధార్ కార్డులతో హాజరు కావాలని కోరారు. సభ్యులు రాధాకష్ణ, రవీందర్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, సత్యపాల్‌రెడ్డి, కిషన్,నాగేందర్‌లు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు


హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 18 : మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయ హుండీని గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి రమేష్ ఆధ్వర్యంలో లెక్కించారు. రూ.4,33,416 వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి రవి, అర్చకులు, సిబ్బంది, లలిత సేవా సమితిసభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీలు వార్షిక ఆదాయాన్ని పెంచుకోవాలి



మామిడిగట్టులో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్, భీమినిలో మాట్లాడుతున్న ఎంపీవో సఫ్దార్ అలీ

మందమర్రిరూరల్, జనవరి 18: గ్రామపంచాయతీలు వార్షిక ఆదాయాన్ని పెంచుకునేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రాహుల్ పేర్కొన్నారు. గురువారం మామిడిగట్టు గ్రామంలో నిర్వహించిన అభివృద్ధి ప్రణాళిక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆర్థిక, సామాజిక, అత్యవసర సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో స్థానిక వనరులను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి ప్రణాళికలు ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకం సక్రమంగా చేపట్టాలని, రోజు పారిశుధ్య పనులను నిర్వహించాలన్నారు. అనంతరం వెంకటాపూర్ నర్సరీని పరిశీలించారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో శశికళ, ఎంపీవో బీరయ్య, సర్పంచు కోట రాయలింగు, పంచాయతీ కార్యదర్శులు సంధ్యారాణి పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

భీమిని: గ్రామ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీఓ సఫ్దార్ అలీ అన్నారు. మండల కేంద్రంలో రైతువేదిక, బిట్టూరుపల్లి, చిన్నగుడిపేట గ్రామాల్లో గురువారం అభివృద్ధి ప్రణాళిక గ్రామ సభలో ఆయన మాట్లాడారు. పలు అంశాలను చర్చించారు. సర్పంచులు గడ్డం ఎల్లాగౌడ్, బొగ్గుల కవిత, కార్యదర్శులు సత్యనారాయణ రాజు, జాహీద్, రమణ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళిక సమావేశం

వేమనపల్లి: సుంపుటం, కల్లెంపల్లి, రాజారాం, దస్నాపూర్ గ్రామాల్లో గురువారం సర్పంచులు తలండి స్వరూపరాణి, కొండగొర్ల బాపు, కుర్సం పద్మ, రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ బాపుల అధ్యక్షతన అభివృద్ధి ప్రణాళికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం, గ్రామపంచాయతీల స్థాయిలో ఆర్థిక, సామాజిక, అత్యవసర సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో స్థానిక వనరులను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి ప్రణాళికలు ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఎంపీవో శ్రీపతి బాపు, పంచాయతీ కార్యదర్శులు సిరాజ్,సంతోష్, సుదర్శన్, పోశం,యూసుఫ్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

భీమారం: మండలంలోని భీమారం, బూరుగుపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో గురువారం అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన కల్పించారు. సీసీ రోడ్లు, మురికి కాలువలు, విద్యుత్, కల్వర్టుల మరమ్మత్తుల కోసం బడ్జెట్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గడ్డె రాంరెడ్డి, మల్లేష్, రమాదేవి, కార్యదర్శులు క్రాంతికుమార్, శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

కోటపల్లి, జనవరి 18 : మండలంలోని జనగామ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంటు రహదారి నిర్మాణ పనులను గురువారం సర్పంచు గట్టు లక్ష్మణ్‌గౌడ్ ప్రారంభించారు. రహదారి నిర్మాణానికి జెడ్పీ నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. రహదారి నిర్మాణంతో ఎస్సీ కాలనీలో రోడ్డు సమస్య తీరనుందన్నారు. మండల కోఆప్షన్ ఎండీ గరీబ్‌ఖాన్, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, మాజీ సర్పంచు చంద్రయ్య, ఉపసర్పంచు శంకర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

లక్షెట్టిపేట రూరల్, జనవరి 18: రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మోటపలుకుల సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకం మనోజ్‌లను మండల డీలర్లు గురువారం లక్షెట్టిపేటలో సన్మానించారు. డీలర్ల సమస్యల సాధన, సంఘం సంక్షేమానికి పనిచేయాలని వారిని కోరారు. పల్లెర్ల మనోహర్, రామాంజనేయులు, గుండ రాజన్న, ఎం. శ్రీనివాస్, సలీం, అడప లచ్చయ్య, అంకతి లచ్చయ్య, పి. వెంకటేష్, శ్రీనివాస్ (ప్లారం), గంగరాజం, రామన్న, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

మోదీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కన్నెపల్లి, జనవరి 18: ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ అన్నారు. కన్నెపల్లి మండలానికి చేరుకున్న భారత్ వికసిత్ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలు లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవికుమార్, బీజేపీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్, కన్నెపల్లి మండల అధ్యక్షుడు రామయ్యయాదవ్, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

కేకే 5 గనిలో కేబుల్ దొంగతనం

మందమర్రిటౌన్, జనవరి 18: మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో బుధవారం రాత్రి 60 మీటర్ల నుంచి 70 మీటర్ల వరకు ఎస్‌డీఎల్ కేబుల్‌ను దొంగిలించారు. గురువారం ఉదయం ఎస్‌అండ్‌పీసీ జూనియర్ ఇన్‌స్పెక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్‌ఐ చంద్రకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దొంగతనం జరిగిన కేబుల్ విలువ రూ. 1.40 లక్షలు ఉంటుందని తెలిపారు. రాత్రి వేళ విధులు నిర్వహిస్తున్న ఎస్‌అండ్‌పీసీ సిబ్బందితో పాటు ఆ ప్రాంతంలో ఎవరెవరు ఉన్నారని ఆరా తీస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

కళాశాలను సందర్శించిన నోడల్ అధికారి


విద్యార్థులతో మాట్లాడుతున్న నోడల్ అధికారి శంకర్

దహెగాం, జనవరి 18: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎస్ శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షికపరీక్షల సమయం దగ్గరపడుతుందన్నందున విద్యార్థులు కళాశాలకు హాజరు కావాలన్నారు. అధ్యాపకులు సెలబస్‌రివిజన్ చేస్తున్నందున ఏవైనా సందేహాలుంటే తీర్చుకోవాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ అమరేందర్, అధ్యాపకులు ఉన్నారు.

విరాళం అందజేత

బెజ్జూరు, జనవరి 18: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలానికి చెందిన తలండి పురుషోత్తంను ఆదుకోవాలని సామాజిక మాధ్యమం ద్వారా దాతల నుంచి సేకరించిన విరాళాలు రూ.13520ను గురువారం బాధితుడి మండలానికి చెందిన శ్రీనివాస్, జావీద్, శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అన్వర్‌హుస్సేన్, రవి, రాజేష్, జలపతి, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

పట్టణంలో ఎన్టీఆర్ వర్ధంతి

ఆసిఫాబాద్, జనవరి 18: జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆత్మారాం, మల్లికార్జున్, లక్ష్మణ్, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్‌లో గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించి రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుళ్లపల్లి లావణ్య, నాయకులు చల్లూరి శంకర్, యలమంచలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన గుళ్లపల్లి ఆనంద్

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపార్లమెంటు కన్వీనర్ గుళ్లపల్లి ఆనంద్ నివాళులర్పించారు. తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 28వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా నాయకులు, కార్యకర్తలున్నారు.


ఆసిఫాబాద్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న టీడీపీ నాయకులు


కాగజ్‌నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నాయకులు


ఎన్టీఆర్‌ఘాట్‌లో నివాళులర్పిస్తున్న గుళ్లపల్లి ఆనంద్

అనక మానిక్‌రావుకు ఎమ్మెల్యేల నివాళి


మానిక్‌రావు మృతదేహంపై పూలమల వేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

జైనూర్, జనవరి 18: మండల కేంద్రానికి చేందిన విశ్రాంత ఉపాధ్యాయుడు అనక మానిక్‌రావు బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ మృతిచెందిన ఉపాధ్యాయుడు అనకమానిక్‌రావు మృతదేహనికి నివాళులర్పించారు. మానిక్‌రావు కుటుంబసభ్యులకు తమప్రగాఢ సంతాపం తెలియ జేశారు. ఈ సందర్భంగా వారివెంట గ్రంథాలయ మాజీ చైర్మన్ కనక యాదవ్‌రావు, బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఇంతి యాజ్‌లాల, నాయకులు మెస్రం అంబాజీ, సర్పంచులు భీంరావు, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో వైద్యులను నియమించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు ఆనంద్‌రావు

కెరమెరి, జనవరి 18: మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడిని నియమించాలని సీఐటీయూ కన్వీనర్ ఆనంద్‌రావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా వైద్యుడు లేక పేదలకు ప్రభుత్వవైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. వెంటనే ఆసుపత్రిలో వైద్యుడి నియమించాలని కోరారు.

లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

సిర్పూర్(యు), జనవరి 18: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతుందని జిల్లా ఆదివాసీ కాంగ్రెస్‌పార్టీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్‌రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గసమావేశం గాంధీభవన్‌లో జరిగిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయలన్నారు.

ఎక్సైజ్‌టాస్క్‌ఫోర్స్ దాడుల్లో సారా పట్టివేత

కరీంనగర్ క్రైం, జనవరి 18 : ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ శివారులో గురువారం జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ కె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా 20 లీటర్ల నాటుసారా పట్టుబడింది. సిరిసేడు గ్రామానికి చెందిన దుగ్యాల పరమేశ్ వద్ద నుంచి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. 375 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని తెలిపారు. నిందితుడు పరమేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, ఖాసింబి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆశలు!

- దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి
- ప్రధానంగా మహాలక్ష్మి, గృహలక్ష్మి, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు
- జిల్లాలో లక్షా 60 వేలపైనే దరఖాస్తులు

చింతలమానేపల్లి, జనవరి 18: పేద కుటుం బాలకు ఆసరాగా అన్నివిధాలుగా ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత నెల 28 నుంచి జనవరి6 వరకు దరఖాస్తులు స్వీకరించిన విషయం విధితమే. అయితే జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్ చేస్తున్నారు. వీటిపై ప్రజల్లో, దరఖాస్తుదారుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. వందరోజుల్లో పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని ప్రభుత్వం చెబు తుండంతో ప్రజలు సంక్షేమ పథకాలపై ఆశగా ఎదురుచూస్తున్నారు.

జిల్లాలో లక్షా 60వేల పైనే దరఖాస్తులు..

జిల్లాలోని 15మండలాల పరిధిలో కాగజ్ నగర్ మున్సిపాలిటీతోపాటు 335గ్రామ పంచాయతీలుండగా, 1,56,012గృహాలున్నాయి. వీటి పరిధిలో 1,335కౌంటర్లను ఏర్పాటుచేసి నియోజక వర్గాలకు, మండలాలకు ఒకప్రత్యేకాధికారిని చొప్పున అధికారులను ఏర్పాటుచేసి ప్రజాపాలనలో భాగంగా ప్రజల వద్దనుండి దరఖాస్తులు స్వీకరించారు.



ఆరు గ్యారంటీ పథకాలు

ప్రధానంగా గృహలక్ష్మి, రేషన్‌కార్డులు, మహాలక్ష్మి కోసమే దరఖాస్తులు..

జిల్లాలో ప్రధానంగా రేషన్‌కార్డులు కొత్తగా మంజూరు చేయాలని తెల్లకాగితంపై రాసి అధికారులకు అందజేశారు. చాలా ఏళ్ల నుంచి కొత్తరేషన్ కార్డుల మంజూరు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమపథకాలకు దూరం అవుతున్నారు. దీనితో గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇళ్లు మంజూరు చేయాలని, మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా నెలకు రూ.2500వందల సాయం, గ్యాస్ సిలిండర్‌కు రూ.500 కోసం దరఖాస్తులు చేశారు. వీటికితోడు రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత పథకాలను దరఖాస్తులు సమర్పించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై దరఖాస్తుదారులంతా సర్వత్రా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

జిల్లాలో మండలాల వారీగా దరఖాస్తులు..

మండలం	దరఖాస్తులు
కాగజ్‌నగర్ మున్సిపాలిటీ	15,230
ఆసిఫాబాద్	17,900
బెజ్జూరు	9,800
చింతలమానేపల్లి	9599
దహెగాం	8881
జైనూరు	9403
కాగజ్‌నగర్ రూరల్	16,790
కెరమెరి	10,014
కౌటాల	11,346
లింగాపూర్	3,947
పెంచికలపేట	4,955
రెబ్బెన	11,156
సిర్పూర్(టి)	8,685
సిర్పూర్(యు)	4,657
తిర్యాణి	7,399
వాంకిడి	11,017



- వ్యవసాయ పథకంపై పట్టింపు లేని ప్రభుత్వం
- నిలిచిపోయిన అవగాహన కార్యక్రమాలు
- నిధులు, విధులు లేని కమిటీలు
- సాంకేతిక పరిజ్ఞానానికి దూరంగా రైతన్న
- కొత్త ప్రభుత్వంపై ఆశలు

'ఆత్మ'ఘోష

నెన్నెల, జనవరి 18: అన్నదాతకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో విలువైన సూచనలు, సలహాలు అందిస్తూ అండగా ఉండాల్సిన వ్యవసాయ సాంకే తిక యాజమాన్య సంస్థ (ఆత్మ) జిల్లాలో ఘోషిస్తోంది. నిధుల కేటా యింపు లేక రైతులకు సాంకేతిక అండ అందడం లేదు. నిధులు విధులు లేక కమిటీలు నిర్వీ ర్యమయ్యాయి. ఆత్మ పథకంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుండటంతో నిర్దేశించిన ప్రకారం జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు జరగడం లేదు. నిధుల కొరతతో పథ కం ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలు నిలిచి పోయా యి. దీంతో జిల్లా రైతులకు సాంకేతిక పరమైన సల హాలు, సూచనలు కరువయ్యాయి.

సాంకేతిక పరిజ్ఞానానికి దూరం

జిల్లాలో సుమారు 4 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. 1.50 లక్షల మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధాన పంటలు పత్తి, వరి కాగా మామిడి తోటలు అధికంగానే ఉన్నాయి. పెద్ద మొత్తంలో కూరగాయలు సాగు చేస్తున్నారు. ఈ రైతు లందరికి ఆధునిక పద్ధతులపై ఆత్మ ద్వారా చైతన్యం చేయాల్సి ఉంది. వ్యవసాయశాఖతో పాటు, ఉద్యా నవన, పట్టుపరిశ్రమ, పశుసంవర్థక, మత్స్యశాఖల పరిధిలో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. రైతుల కు క్షేత్ర సందర్శనలు, అవగాహన సదస్సులు నిర్వ హించాల్సి ఉంది. వ్యవసాయ రంగ నిపుణు లు, శాస్త్ర వేత్తల సలహాలు, సూచనలు ఇవ్వడానికి సదస్సులు నిర్వహించాలి.

మారుతున్న కాలానుగుణంగా నూతన వంగడా లను పరిచయం చేయాల్సి ఉంటుంది. కిసాన్ మేళాలు నిర్వహించి ఆధునిక యంత్రాలు, పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్, పాలిహౌజ్, మల్చింగ్‌పై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. అయితే ఇవేవి జరగడం లేదు. రెండేళ్లుగా నెన్నెల మండలంలో ఆత్మ ద్వారా ఏ ఒక్క కార్యక్రమం చేపట్టలేదు. కార్యక్రమాల నిర్వహణకు యేటా లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు చెప్పడం తప్ప క్షేత్రస్థాయికి నిధులు చేరడం లేదు. ఫలితంగా ఆత్మ కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోయాయి. మొ త్తంగా శాస్త్ర, సాంకేతిక పరమైన 14 రకాల కార్యక్ర మాలు నిర్వహించాల్సి ఉండగా ఏ ఒక్క కార్యక్రమం నిర్వహించిన దాఖలాలు లేవు.

నిధులు.. విధులు లేని కమిటీలు

జిల్లా స్థాయి ఆత్మకమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా వ్యవసాయాధికారి కన్వీ న ర్‌గా ఉంటారు. పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు డివిజన్‌కు ఒక చైర్మన్ ను నామినేట్ చేసి కమిటీని వేస్తారు. డివి జన్ చైర్మన్ నేతృత్వంలోనే ఆయా గ్రామా ల్లో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. భీమిని, బెల్లంపల్లి, చెన్నూరు డివిజన్లలో ఆత్మ కమిటీలు ఉన్నాయి. వ్యవసాయ, ఉ ద్యానవన, పశుసంవర్థక, సెరికల్చరల్, మత్స్య తదితర శాఖల అధికారులను కలు పుకొని టెక్నికల్ కమిటీలను వేశారు. 24 మందితో రైతు సలహా కమిటీలను ఏర్పా టు చేశారు.

2001లో ప్రారంభమైన ఈ పథకం అమలు కోసం కొన్నాళ్లు నిధులు సజావు గానే రావడంతో అప్పట్లో కార్యక్రమా లను చేపట్టారు. రెండేళ్లుగా నిధులు నిలిచి పోవడంతో ఆత్మ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని అధికారులు అంటున్నారు. కొత్త ప్రభుత్వం ఆత్మ పథకానికి నిధులు మంజూరు చేసి గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టాల్సిన అవవరం ఎంతైనా ఉంది. జిల్లా ఎమ్మెల్యేలు ఇందుకు చొరవచూపాలని రైతులు కోరుతున్నారు.

సాంప్రదాయ పద్ధతుల్లో సాగు చేసి నష్టాల పాలు



జంబిశెట్టిసతీష్, రైతు నందులపల్లి

ఈ ప్రాంత రైతులు శాస్త్ర, సాం కేతిక పద్ధతులపై అవగాహన లేక సాంప్రదాయ పద్ధతుల్లోనే సాగు చేసి నష్టాలు చవి చూస్తున్నారు. మారిన పరిస్థితుల కు అనుగుణంగా వ్యవసాయంలో పరికరాలను ఉప యోగించడం తప్పనిసరి. శ్రమ, పెట్టుబడి తగ్గించి ఆధునిక పద్ధతుల్లో సాగు చేసి అధిక దిగుబడులు సాధించేలా రైతులను చైతన్య పర్చాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన పెంపొందించాలి.

ఆత్మకు నిధులు కేటాయించాలి



ఆనందపు రాజన్న, రైతు, ఆవడం

గతంలో ఆత్మ ద్వారా రైతులకు ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపట్టారు. అప్పట్లో ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి పంట క్షేత్రాలను సంద ర్శించే ఏర్పాట్లు చేశారు. కాని ప్రస్తుతం ఆత్మ పేరే వినరావడం లేదు. కమిటీలకు నిధులు, విధులు లేకుండా అలంకార ప్రాయంగా ఉంటున్నాయి. రైతాం గానికి ఆత్మ ద్వారా ఆధునిక పరిజ్ఞానం అందిచాల్సిన అవసరం ఉంది. నిరాధారణకు గురవుతున్న ఆత్మకు కొత్త ప్రభుత్వం నిధులు కేటాయించి గత వైభవా న్ని తీసుకురావాలి.



నెన్నెల మండలం గొల్లపల్లిలో ఆత్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు (ఫైల్)

అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి



బెల్లంపల్లి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి, జనవరి 18 : అన్ని శాఖల అధికారులు ప్రజలకు జవాబుదారిగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. సమావేశానికి కలెక్టర్ బదావత్ సంతోష్ హాజ రయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నియోజక వర్గ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి సక్రమంగా అం దించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలని, అప్పుడే ప్రభు త్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచిం చారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్ ఆధ్వర్యంలో న్యాయవా దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

వేమనపల్లి: అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలె క్టర్ బదావత్ సంతోష్ హెచ్చరించారు. మండ లంలోని పలు కార్యాల యాలను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ప్రభు త్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్, ఎంపీడీ వో కార్యాలయాలను తనిఖీ చేశారు. కార్యాలయాల్లో రిజిష్టర్‌లను పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు స్థానికంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి గ్రామీణులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది పర్యటించాలని పేర్కొ న్నారు. ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. వేమనపల్లి సమీపంలోని ప్రాణహిత నది పరిసర ప్రాంతాలను పరిశీలించారు. తహసీల్దార్ సదా నందం, ఎంపీవో బాపురావు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్య దర్శులు ఉన్నారు.



వేమనపల్లి ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్

ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ గడువు పొడిగింపు

ఏసీసీ, జనవరి 18 : ఇన్‌స్పైర్ మనాక్ సైన్స్ ఎగ్జిబిషన్ దరఖాస్తుల గడువు పొడిగించినట్లు డీఈవో యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈ నెల 27వ తేదీ వరకు ప్రాజెక్టుల వివరాలను నమోదు చేయాలని సూచిం చారు. జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైన పాఠశా లల ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు విద్యార్థుల ప్రాజెక్టులు నమోదయ్యేలా పర్యవేక్షించాల న్నారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి మధుబాబు 9849550200లో సంప్రదించాలన్నారు.

పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి

చెన్నూరు, జనవరి 18: పేదల గుడిసెలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య డి మాండ్ చేశారు. ఇండ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీ నర్ ఉమారాణి అధ్యక్షతన బావురావుపేట రాజన్న కాలనీ వాసుల జనరల్ బాడీ సమావేశాన్ని గురు వారం నిర్వహించారు. ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గతేడాది నుంచి 69 కేంద్రాల్లో ప్రభుత్వ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. బావురావుపేట సమీపంలో ప్రభుత్వ అసైన్డ్ భూమిలో పేదలు గుడిసెలు వేసు కుని ఉంటున్నారని వీరికి పట్టాలు ఇచ్చి సౌకర్యాలు కల్పించాలన్నారు. నగేష్‌కుమార్, సమ్మక్క, బూదక్క, నాగజ్యోతి, రేణుక, రాజేశ్వరి, సహనబేగం, మంజుల, సరిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో విచారణ



పాఠశాల హాజరు పట్టికలో ఇంకును పరిశీలిస్తున్న విచారణ అధికారి

దండేపల్లి, జనవరి 18: లింగాపూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో జరిగిన అవినీతి అక్రమాలపై గురువారం ప్రిన్సిపాల్ అనిలా, పాఠశాల ఉపాధ్యాయులపై ఎంఈ వో కాసుల రవీందర్, విచారణ అధికారి సర్దర్ ఆలీ ఖాన్‌లు విచారణ చేపట్టారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికలో ఇంకు వేయడం, విద్యార్థులకు డ్రెస్సులు, టీషర్ట్ ఇప్పిసానని ఒక్కో విద్యార్థి నుంచి రూ.1500 వసూలు చేయడం, వార్షికోత్సవం సందర్భంగా ఒక్కో విద్యార్థి నుంచి రూ.200 వసూలు చేయడంపై తల్లిదం డ్రులు డీఈవోకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ అనిలా, ఉపాధ్యాయుల మధ్య కొంతకాలంగా వాగ్వా దాలు జరుగుతున్నాయి. ఉపాధ్యా యులకు సంబంధిం చిన బకాయిలను రూ.4,82,397 ప్రిన్సిపాల్ సొంత ఖర్చులకు వాడుకొని అక్రమాలకు పాల్పడటంతో ఉపాధ్యాయులు డీఈవోకు ఫిర్యాదు చేయడంతో మళ్లీ వారి ఖాతాలో జమ చేశారన్నారు. ప్రిన్సిపాల్, సిబ్బంది సమన్వయ లోపంతో పాఠశాల ప్రతిష్టకు భంగం కలుగుతుందన్నారు.

డీఈవో ఆదేశాల మేరకు పాఠ శాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఉపాధ్యా యుల హాజరు పట్టికలో ఇంకు ఎలా పడిందో, డబ్బు లు వసూలుపై విద్యార్థుల తల్లిదండ్రులతో విచారణ చేపట్టారు. నివేదికను జిల్లా విద్యాధికారికి ఇవ్వనున్నట్లు వారు వెల్లడించారు.

సదస్సు పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న జన సమితి నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 18 : హైద్రాబాద్ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో ఈ నెల 21న నిర్వహించే తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర సదస్సు పోస్టర్లను గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు విడు దల చేశారు. సదస్సుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి యువత, మేధావులు, ఉద్యమకా రులు, నాయకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబన్న, రామచంద్రరెడ్డి, శ్రీనివాస్, ప్రదీప్, సిరాజ్, వెంకటసాయి, ప్రశాంత్‌రెడ్డి, ధర్మ, రమేష్‌చంద్ర, అంజయ్య, సుధాకర్, అంజిత్, పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న కమ్మ సేవా సమితి నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 18: టీడీపీ వ్యవ స్థాపకులు, దివంగత ఎన్‌టీ రామారావు వర్ధంతిని కమ్మ సేవా సమితి నాయకులు గురువారం ఘనం గా నిర్వహించారు. లక్ష్మీటాకీస్ చౌరస్తాలోని ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రెడ్డి కాలనీలోని కమ్మ సేవా సమితి కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహిం చారు. సేకరించిన 30 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులకు అప్పగించారు. సంఘం గౌరవాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు, అధ్యక్షుడు వడ్డే వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు కోశాధికారి శ్రీనివాసరావు, కౌన్సిలర్ రావుల ఉప్పల య్య, బాలాజీ, కృష్ణమూర్తి, శ్రీహరి, కేశవ్, శ్రీనివాస రావు, విశ్వేశ్వర్‌రావు, సత్యనారాయణ, గంగాధర్, రాజేంద్రప్రసాద్, సురేష్‌బాబు, వరలక్ష్మీ, కల్పన, వీరవేణి, శ్రీదేవి, సుజాత పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: ఎన్టీ రామరావు వర్ధంతిని టీడీపీ కార్యాలయంలో నాయకులు నిర్వహిం చారు. ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద పల్లి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు. రూ. 2 కిలో బియ్యం పథకం తీసుకువచ్చి పేదలకు అన్నం పెట్టిన మహానీయు డన్నారు. ఎండీ షరీఫా, సంపత్, తిరుపతి, రాజే శ్వర్‌రావు, కిష్టయ్య, సుగుణ, సంధ్య, శంకర్, సత్య నారాయణ, రాజేష్, నర్సయ్య, భాగ్య పాల్గొన్నారు.

బెల్లంపల్లి: మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు వర్ధంతిని టీఎస్‌టీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమ్మ అనాథాశ్ర మానికి 25 కిలోల బియ్యం, సరుకులు, పండ్లు, కూరగాయలు అందిం చారు. మణిరాంసింగ్, మల్లయ్య, జీవరత్నం, హసన్, గంగాధర్‌గౌడ్, నారా యణ, పోచం, సారయ్య, శంకరయ్య, రాజు, రమేష్, భగవాన్‌సింగ్, వెంకటేష్, కరుణాకర్ పాల్గొన్నారు.



మందమర్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో టీడీపీ నాయకులు

హెచ్‌ఐవీపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 18 : హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుబ్బారా యుడు పేర్కొన్నారు. గురువారం ఓవర్ బ్రిడ్జి, కూరగాయల మార్కెట్, బస్టాండ్ ప్రాంతాల్లో ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కళాకా రుల అవగాహన ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ సుఖవ్యాధులు ఉన్న వారికి హెచ్‌ఐవీ వ్యాధి సోకే అవకాశం ఎక్కు వగా ఉంటుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షల వివరాలు రహ స్యంగా ఉంచుతామన్నారు. కళాజాత బృందం కళాకారులు ఆటాపాటల ద్వారా హెచ్‌వీఐ, సుఖవ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సూపర్‌వైజర్ అనిల్‌కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియయాలు పాటించాలి



స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న డీసీపీ సుధీర్‌రాంనాథ్‌కేకన్

హాజీపూర్, జనవరి 18: ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని డీసీపీ సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. గురువారం వేంపల్లిలో గల ఆర్టీఏ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్యతో కలిసి 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల బ్యానర్లు, గోడ ప్రతులు, స్టిక్క ర్లను ఆవిష్కరించారు. డీసీపీ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితంగా ప్రయాణించి గమ్య స్థానాలకు చేరుకోవచ్చ న్నారు. ఈ నెల 15 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తామని, ప్రజలకు రోడ్డు భద్రత నిబంధనలపై అవ గాహన కల్పిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్టు ధరించాలని, ఫోన్ మాట్లాడుతు, మద్యం సేవించి వాహ నాలు నడపవద్దని సూచించారు. ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు వాహనా ల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి ప్రయాణించ వద్దన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ గమ్యస్థానాలకు చేరాలన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రిలే దీక్ష



రిలే దీక్షను ప్రారంభిస్తున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

నస్పూర్, జనవరి 18: నస్పూర్ మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం కాం ట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నస్పూర్ గేట్ వద్ద రిలే నిరహార దీక్షను చేపట్టారు. దీక్షలను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల ఈపీఎఫ్ డబ్బులను కార్మికుల ఖాతాల్లో జమ చేయయాలని డిమాండ్ చేశారు. కొత్తగా నియా మకమైన కార్మికుల పేర్లను ఆన్‌లైన్‌లో చేర్చాలని, కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. కార్మికులకు ప్రతీ నెల 1వ తేదీన వేతనం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, హక్కుల సాధనకు ఆందోళన చేపట్టా మన్నారు. దీక్షలో కొయ్యల వెంకటి, దాసరి రాజేశ్వర్, మద్దెర్ల సతీష్, రాజం, అడ్లకొండ ప్రభాకర్, గారె లింగయ్య, గారె కిష్టయ్య, దాసరి రమా, కాంపెల్లి రాజం తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిర పోస్టర్ల విడుదల

ఏసీసీ, జనవరి 18 : అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ వాల్ పోస్టర్లను జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో గురువారం విడుదల చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో రామ మందిర ప్రారంభో త్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అన్ని దేవాలయాల్లో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయాలన్నారు. ప్రజలు మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించే భవ్య శోభాయాత్రలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఐబీ చౌరస్తా హనుమాన్ విగ్రహం నుంచి విశ్వనాథ ఆలయం మార్కెట్ చౌరస్తా మీదుగా జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. ఆలయ పూజారీ నరహరి శర్మ, అర్చకులు, శోభాయాత్ర సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న డీఈవో యాదయ్య

ఏసీసీ, జనవరి 18: పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం క్యాలెండర్‌ను డీఈవో యాదయ్య గురువారం ఆవిష్కరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిం చిన అనంతరం డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైన దని, టీచర్లు నిబద్ధతతో పనిచేసి సమాజంలో వృత్తికి గౌరవం పెంపొందిం చాలన్నారు. పీఆర్‌టీయూ సంఘం నాయకులు ఉపాధ్యాయుల శ్రేయస్సు తోపాటు విద్యాశాఖ సమర్థవంతంగా పనిచేయడానికి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దరణికోట వేణు గోపాల్, నూరినేని గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమటం రామకృష్ణ, సుధీర్ రావు, లక్ష్మినారాయణ, రామ్మోహన్‌రావు, సత్యనారాయణరావు, సాంబయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాలిపోయిన పత్తి

చెన్నూరు, జనవరి 18: మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో వేము పల్లి శ్రీనివాస్‌రెడ్డి అనే రైతుకు చెందిన పత్తి ప్రమాదవశాత్తూ కాలిపో యింది. ఇంట్లో ఉన్న సుమారు 50 క్వింటాళ్ల పత్తిని నిల్వ ఉంచగా గురు వారం షార్ట్‌సర్క్యూట్ కావడంతో మంటలు లేచి పత్తికి నిప్పంటుకుంది. గమనించిన కుటుంబీకులు వెంటనే ఆర్పివేశారు. సుమారు 15 క్వింటాళ్ల పత్తి కాలిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పత్తి విలువ సుమారు రూ. 1.50 లక్షలు ఉంటుందని, తనను ఆదుకోవాలని రైతు కోరాడు.

మానవత్వం చాటుకున్న ఎస్‌ఐ

కోటపల్లి, జనవరి 18 : రోడ్డు ప్రమాదానికి గురైన మహిళను వెంటనే తన వాహనంలో ఆసుపత్రికి పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు ఎస్‌ఐ సురేష్. గురువారం దేవులవాడ సమీపంలో ప్రమాదవశాత్తూ బైక్‌పై నుంచి ఓ మహిళ కింద పడింది. అటు వైపు వెళ్తున్న ఎస్‌ఐ సురేష్ బాధితురాలిని వాహనంలో చెన్నూరు ఆసుపత్రికి తరలించారు.